

నేడు వామపక్షాల నిరసన ర్యాలీ

బివి రాఘవులు రాక

బివి రాఘవులు, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : పెంచిన విద్యుత్‌ఛార్జీలు తగ్గించాలని ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ నేడు వామపక్షాలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నాయి. ఉదయం 10గంటలకు స్థానిక గాంధీ బొమ్మ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీకి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరుకానున్నారు. సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష నాయకులు ర్యాలీలో పాల్గొననున్నాయి. వామపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు.

వైసిపిలో టికెట్స్ టెన్షన్.. టెన్షన్..!

ముగ్గురు అభ్యర్థులకు అనుమానం -ఇప్పటికే ముగ్గురు టిడిపి గూటికి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2024 ఎన్నికలకు అధికార వైసిపి సిద్ధమవుతోంది. రానున్న ఎన్నికల్లో సిట్టింగ్ ఎంఎల్‌ఎలకు టికెట్స్ వచ్చే అవకాశం లేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం తాడేపల్లిలో ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, నియోజవర్గ ఇన్‌ఛార్జ్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటికే పికె. టీమ్‌తోపాటు ఇంటిలిజెన్స్, ఎస్‌బి, తోపాటు మరికొన్ని నివేదికలను ముఖ్యమంత్రి వద్దకు చేరినట్లు తెలిసింది. ఇంటింటికి మన ప్రభుత్వం, కార్యక్రమంలో ఎవరు ఎలా పనిచేశారు. ప్రజల్లో ఎలాంటి పేరు ఉంది. అనే అంశాలను పరిగణంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. ఇదే విషయాన్ని సిఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎవరికి సీట్లు వస్తాయి, రావు అనే విషయంపై అటు వైసిపి నేతల్లోనూ, ఇటు ప్రజల్లోనూ తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇప్పటికే ముగ్గురు వైసిపి ఎంఎల్‌ఎలు పార్టీని వీడారు. వెంకటగిరి, ఉదయగిరి, నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎలు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీని వీడి టిడిపిలో చేరారు. అక్కడ ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. వెంకటగిరి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేకపాటి రాజారెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నియమించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సిఎం వద్ద ఉన్న నివేదిక ప్రకారం జిల్లాలో ముగ్గురు సిట్టింగ్‌లకు టికెట్ ఇవ్వరని తెలుస్తోంది. ఇద్దరు ఇన్‌ఛార్జ్‌లకు అవకాశం లేనట్లు ప్రచారం సాగుతోంది.

వైసిపిలో టికెట్స్ టెన్షన్ మొదలైంది. 2024 ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం తాడేపల్లిలో జరిగిన ఆపార్టీ నేతల సమా వేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంఎల్‌ఎలకు 60 మందికి టికెట్ ఇవ్వడం లేదని చెప్పినట్లు తెలిసింది. ఈ పరిణామాలతో జిల్లాలోని ముగ్గురు నేతలు ఆ జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే ముగ్గురు ఎంఎల్‌ఎలు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని మూడు నియోజకవర్గాలు నెల్లూరు సిటీ, గూడూరు, కావలి ఎంఎల్‌ఎల పనితీరు బాగాలేదని నివేదిక ఇచ్చినట్లు సమాచారం.



ముగ్గురు అభ్యర్థులకు అనుమానమే..!

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వద్ద ఉన్న నివేదిక ప్రకారం ముగ్గురు సిట్టింగ్ ఎంఎల్‌ఎల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. నెల్లూరు సిటి ఎంఎల్‌ఎ పి. అనిల్‌కుమార్‌యాదవ్, కావలి ఎంఎల్‌ఎ రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, గూడూరు ఎంఎల్‌ఎ వరప్రసాద్ పేర్లు ఉన్నట్లు సమాచారం. ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమంతోపాటు, ప్రజల్లో వ్యతిరేకత ఉన్నట్లు ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ముగ్గురు సిట్టింగ్‌లు గెలిచే అవకాశం లేనట్లు నివేదికలో చెప్పినట్లు తెలుస్తోంది. నెల్లూరు, కావలి ఎంఎల్‌ఎలను ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. గూడూరు ఎంఎల్‌ఎ వరప్రసాద్ స్థానంలో కొత్త వ్యక్తిని తీసుకు రావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టికెట్ రాని వారు ఆధ్వర్యపద్దతిని మరో అవకాశం ఇస్తామని ఆపార్టీ చెబుతోంది.ఉదయగిరి ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, వెంకటగిరి ఇన్‌ఛార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నియమించిన విషయం తెలిసిందే. ఇద్దరి ఇన్‌ఛార్జ్‌ల పనితీరు పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. వీరిద్దరికి ఇక్కడ పక్కన పెడతారని ప్రచారం సాగుతోంది. వైసిపిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీలో ఉన్న విభేదాలు, అభ్యర్థుల ఎంపిక విషయాలపై ఆపార్టీ దృష్టి పెట్టింది. వైసిపిలో ముగ్గురు సిట్టింగ్‌లు, ఇద్దరు ఇన్‌ఛార్జ్‌లకు టికెట్ అవకాశం లేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రి అనిల్, రామ్‌కుమార్‌రెడ్డి విషయంలో సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఏం జరుగుతుందో చూడాలి.

మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

అక్టోబరు 3న బ్లాక్ డే

-నెల్లూరు: కేంద్రం మూడు నల్ల చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నించే సమయంలో రైతులు వ్యతిరేకించి ఆందోళన చేస్తున్న సమయంలో చోటు చేసుకున్న ఘటనలో రైతులు మృతి చెందారని, వ సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబరు 3వ తేదిన బ్లాక్ డే పేరుతో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడతున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నల్లచట్టాలను వ్యతిరేకంగా యుపిలోని లక్కింపూర్ ఖేరి ప్రాంతంలో రైతులు నిరసన తెలియజేసి వెళ్తున్న సమయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడు మద్యం సేవించి కారును వేగంగా రైతులపై నడపడంతో ముగ్గురు రైతులు, ఒక మీడియా ప్రతినిధి మృతిచెందారన్నారు. ఈ దుర్ఘటనపై పోలీసు విచారణ నేటి వరకు చేపట్టు లేదన్నారు. ఎటువంటి చర్యలు తీసు కోలేదని ఆ సందర్భాన్ని పురస్కరించుకొని దేశం మొత్తం మీద బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకు రావడంతోపాటు వ్యవసాయ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రయత్నించిందన్నారు. వీటి వల్ల రైతాంగానికి తీరని నష్టమని 2020 నవంబరు మాసం నుంచి ఢిల్లీ పొలిమేరలో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. ఈ ఆందోళన 2021 ఆక్టోబరు 31వరకు అంటే ఏడాది కాలం పాటు రైతాంగం ఆందోళనలో సుమారు 850 మంది రైతు సోదరులు మృతి చెందారన్నారు.రైతులు తమ మనుగడను కాపాడుకునేందుకు చేసిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తన పంతాన్ని విడనాడి అక్టోబరు 31న పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పి నల్లచట్టాలను రద్దు చేశారన్నారు. ఆ పోరాట కాలంలో శాంతియుతంగా పోరాటం చేస్తుంటే వారిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడు కారు నడిపారని, ఈ ఘటనలో ముగ్గురు రైతులు మృతిచెందారన్నారు. అక్టోబరు 3వ తేదీ ఈ దేశానికే చీకటి దినంగా రైతులు భావిస్తున్నారన్నారు. రైతు సంఘాల సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, గంగ పట్నం రమ ణయ్య, ఎం.పుల్లయ్య, రాపూరి రాధాకృష్ణ నాయుడు, ఎస్‌కె షాన్‌వాజ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం రావాలి

కలెక్టర్ ఎం. హరి నారాయణన్

ప్రజాశక్తి-కోవూరు

ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యం కల్పిస్తూ, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఆరోగ్య భద్రత కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పడుగుపాడు వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించనున్న నేపథ్యంలో పైలెట్ ప్రాజెక్టుగా పడుగుపాడు విలేజ్ హెల్త్ క్లినిక్‌లో జగనన్న సురక్ష క్యాంపును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ క్యాంపులో సుమారు 500కు పైగా టోకెన్లు జారీ చేసి ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులతో వైద్య సేవలు అందజేసినట్లు చెప్పారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఒక విడతలో వాలంటీర్లు జగనన్న సురక్ష, ఆరోగ్యశ్రీపై ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పిస్తారని, రెండో విడతలో మెడికల్ ఆఫీసర్, ఎఎన్ఎం, ఆశ కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి ఏడు రకాల పరీక్షలు చేసి, వారిని జగనన్న సురక్ష క్యాంపునకు తీసుకొచ్చి వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు, మందులు అందజేస్తారని చెప్పారు. కంటి అద్దాలను కూడా అవసరమైన వారికి ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్ బాబు రెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపీపీ పార్వతి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, డిఎంఅండ్‌హెచ్ఓ పెంచలయ్య, నియోజక వర్గ ప్రత్యేక అధికారి బాపిరెడ్డి, డిపిఒ సుస్మిత, డిసి హెచ్ ఎస్ రమేష్‌నాథ్, ఎంపీడీఓ శ్రీహరి, తహశీల్దార్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :వర్షాకాలపు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నగర వ్యాప్తంగా డ్రెయిన్ కాలువల్లో పూడికతీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్య సమస్యలను పరిష్కారించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్టోన్ హౌస్ పేట, రేబాలా వారి వీధి, ఏ. సి. నగర్, రామ్మూర్తి నగర్ తదితర ప్రాంతాలను మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు.తడి, పొడి చెత్తను వాహనాల ద్వారా ఇళ్ల నుంచి మాత్రమే సేకరించాలని, వీధుల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి స్థానికులను హెచ్చరించాలని సూచించారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్వైజర్ లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :స్త్రీ పురుషుల బాస్కెట్ జట్ల ఎంపిక మంగళవారం కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగింది. జిల్లా నుంచి సుమారు 30 మంది బాలురు 25 మంది బాలికలు ఈ ఎంపికలలో పాల్గొన్నారు. వీరిలో నైపుణ్యం కలిగిన 12 మంది బాలురు, 12 మంది బాలికలను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలోల పాల్గొంటారు. ఈ పోటీలు పశ్చిమగోదావరి జిల్లా మార్టేరులో ఈనెల 29 నుంచి అక్టోబరు 2 వరకు జరగనున్నాయి. అసోసియేషన్ చైర్మన్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ఈ రెండు జట్లు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. జట్లకు క్రీడా దు స్తులు ఇవ్వడానికి ముందుకు రావడం చాలా హర్షనీయం.సెక్రెటరీ టి సుబ్బారావు , ప్రెసిడెంట్ సురేష్ ధన్యవాదములు తెలిపినారు. సెలక్షన్లలో సెక్రటరీ టి సుబ్బారావు అసోసియేషన్ ప్రతినిధి సయ్యద్ జిలాని భాష పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్టు రాష్ట్రానికి వరం..

ప్రజాశక్తి-గుడ్లూరు : రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన రామాయపట్నం పోర్టును సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. పోర్టు అధికారులు పోర్టు నిర్మాణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సముద్రంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను చూపించి వివరించారు. మొత్తం 850 ఎకరాల విస్తీర్ణంతో ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోర్ట్ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు పోర్ట్ అధికారి కంద పెరుమాళ్ , సుధాకర్ రావు చైర్మన్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీర ప్రాంతం మీద ప్రత్యేక దష్టి పెట్టి పోర్టులు ,హార్బర్లు నిర్మిస్తు న్నారన్నారు.

జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

ఉలవపాడు : మేరా మట్టి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిశు శాఖ వారి ఆదేశాల మేరకు మంగళవారం ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నాయకుల వేషధారణలో పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం వి ప్రసాద్ రావు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు మహాత్మా గాంధీ, మదర్ తెరిసా, ఝాన్సీ లక్ష్మీబాయి,రాణి రుద్రమదేవి పలు జాతీయ నాయకుల వేషధారణలో పిల్లలు అలరించినట్లు ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు ఉన్నారు.

రూ 50 లక్షల నిధులు మంజూరు

కందుకూరు : శాసన మండలి సమావేశాల సందర్భంగా మంగళవారం ఎంఎల్‌సి తూమాటి మాధవ రావు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలంలోని చెరుకూరు మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ పునరుద్ధరణ కోసం సుమారు రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించారు. సిఎం సహాయ నిధి కింద కొన్ని మెడికల్ బిల్స్ ను ముఖ్యమంత్రి ద్వారా ఆమోదింపజేశారు.

అండర్-14 క్రికెట్ పోటీలకు

శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: జిల్లా క్రీడా సమాఖ ఆధ్వర్యంలో ఎసి సుబ్బారెడ్డి స్టేడియం లో జరిగిన అండర్-14 క్రికెట్ పోటీల ఎంపికల్లో బుజబుజ నెల్లూరు లోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన బోనుబోయిన బాల కౌశిక్ జిల్లా జట్టుకు ఎంపిక య్యాడు.. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో కౌశిక్ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించనున్నాడు..ఈ సంధర్భంగా పాఠశాలలో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషు కౌశిక్ ను ప్రత్యే కంగా అభినందించారు. పాధ్యాయులు ఉన్నారు.

డివైడర్లు పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు :నగర వ్యాప్తంగా రోడ్ల మధ్యలోని డివైడర్లలో పచ్చదనాన్ని ఇచ్చే మొక్కలను నాటి సంరక్షించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక మద్రాసు బస్టాండ్, కె.వి.ఆర్ కూడలి, కరెంట్ ఆఫీస్ కూడలి ప్రాంతాల్లోని ఐ ల్యాండ్స్, డివైడర్లను అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. పర్యావరణానికి మేలు చేకూర్చే మొక్కలను ఎంపిక చేసుకుని నగర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ సంపత్ కుమార్, ఉద్యాన శాఖ ఏ.డి ప్రదీప్, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, అధికారులు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై దమనకాండను ఖండిస్తూ

వెల్లువెత్తిన నిరసనలు

ర్యాలీ చేస్తున్న సిపిఎం నాయకులు

గాంధీ బొమ్మ సెంటర్‌లో..

నెల్లూరు :అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన దమనకాండ హేయమైన చర్య అని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. విజయవాడలో అంగన్‌వాడీలపై ప్రభుత్వ చర్యను ఖండిస్తూ సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప గుడి సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ.అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత దాడి చే యించి పోలీస్ స్టేషన్ తరలించడాన్ని సిఐటియు రూరల్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీలను పోలీసుల చేత కొట్టించడం, వాహనాలలో కుక్కడం చాలా దారుణమన్నారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్, సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు దేవతా డి సంపత్ కుమార్ మాట్లాడారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు,శాఖ కార్యదర్శి ఎస్‌కె ఖాలేషా,ఆటో వర్కర్స్ నాయకులు కష్టారెడ్డి, కుమార్ ,వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో..

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళనను భగ్నం చేయడం, అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కమిటీ పేర్కొంది. మంగళవారం విజయవాడలో అంగన్‌వాడీలపై పోలీసులు జరిపిన లాఠీ ఛార్జీలు, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలను వ్యతిరేకిస్తూ నగరంలోని గాంధీబొమ్మ ప్రాంతంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహనాబేగం మాట్లాడుతూ పోలీసులు అంగన్‌వాడీల పట్ల వ్యవహరించిన తీరు దారుణమన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడి అంగన్‌వాడీ మహిళల ఆందోళనను అడ్డుకోలేరన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు పద్మమ్మ, సంపూర్ణమ్మ, కామాక్షి, మలెమ్మ ఉన్నారు.

సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధం ఆపాలని డిమాండ్ చేస్తూ 27వ తేదీ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో జరుగు భారీ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో చిన్నబజార్ ప్రాంతంలోని పండ్ల మార్కెట్ సెంటర్ నుంచి జెండా వీధి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేడు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న భారీ ర్యాలీని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరావు, పి. సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, శాఖా కార్యదర్శులు ఏ. శ్రీనివాసులు రెడ్డి, ఫయాజ్ , పండ్ల మార్కెట్ యూనియన్ నాయకులు బసవయ్య, మాల్యాద్రి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : అంగన్వాడీ కార్యకర్తల పట్ల వైసిపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సిగ్గుచేటని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా విమర్శించారు. జగన్ ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా మంగళవారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్లో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ, ధర్నా చేపట్టారు. సిఐటియు, ఎపిఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. తోటపల్లిగూడూరు అంగన్వాడి సెక్టార్ భాగ్యమ్మ, పుష్పలత, తులసి, రాజ్యలక్ష్మి, కోడూరు సెక్టార్, అనిత, పోలమ్మ, మరియమ్మ, భాగ్యలక్ష్మి, నరుకూరు సెంటర్ సిఐటియూ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాశిన పరుశురామయ్య ఉన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు

నెల్లూరులో...

కందుకూరు :నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి కందుకూరులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ప్రజలు సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో కందుకూరులోని నియోజక పార్టీ ఆఫీస్ వద్ద జరిగిన 14వరోజు దీక్షలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తరలివచ్చారు. ముందుగా పార్టీ నేతలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందుకూరు నియోజ కవర్గమునకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో అభివద్ధి చేస్తే జగన్ చేసిన స్కాం డెవలప్ మెంట్ లతో రాష్ట్ర ప్రతిష్ట దిగజారిపోయిందని విమర్శించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటి వారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర సాంస్కతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నాయకులు ఉమ్మనేని సుబ్బారావు, సోంపల్లి మనోహర్ పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతి

నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా కందుకూరు నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్‌కు మంగళవారం మెమోరాండం అందజేశారు. రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, కందుకూరు నియోజకవర్గ సాంస్కతిక విభాగం ప్రధాన కార్యదర్శి చింతల సింగయ్య, లింగసముద్రం మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి పూరిమెట్ల మాల్యాద్రి పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ : చంద్రబాబుకు మద్దతుగా టిడిపి నేతలు చేస్తున్న రిలే దీక్షలు 14వ రోజుకు చేరాయి. మాజీ మంత్రి పొంగూరు నారాయణ సూచనల మేరకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రిలే దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, నగర అధ్యక్షుడు మావిడాల మధు, మాజీ జెడ్‌పిటిసి విజేతారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, తెలుగు యువత అధ్యక్షులు తిరుమల నాయుడు, బాలాజీ పాల్గొన్నారు.

రాపూరు :నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా రాపూరు -రాజంపేట రోడ్డులో మాజీ వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకష్ణ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ప్రారంభించారు. బాబుకు తోడుగా, నియంతపై పోరాటం కోసం మేము సైతం.. అంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.టిడిపి మండల పార్టీ అధ్యక్షులు దందోల్ వెంకటేశ్వర్ రెడ్డి. జిల్లా నాయకులు. కొండ్లపూడి రాఘవరెడ్డి, కోటి నాయుడు పాల్గొన్నారు.

పొదలకూరు : రాష్ట్రంలో జరిగేదమనకాండను ప్రజలంతా గమనిస్తున్నారని టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో 'బాబుతో నేను' పేరుతో నిర్వహించిన రిలే నిరాహార దీక్షను సోమిరెడ్డి సందర్శించారు. మీడియాతో మాట్లాడారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సర్వేపల్లి నియోజకవర్గ అబ్జర్వర్ దావా పెంచలరావు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు, మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు ఉన్నారు.

ప్రయివేటు వ్యక్తుల భూములను

నిషేధిత భూములుగా నమోదు చేశారు..

ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : ఎండోమెంట్ భూములను ఆక్రమించి యథేచ్ఛగా అనుభవిస్తున్నా పట్టించుకోని అధికారులు రైతుల సొంత భూములను ఎండోమెంట్ భూములుగా చూపి నిషేధిత జాబితాలో చేర్చడం ఏమిటని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీ సమా వేశాల్లో మహీధర్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో 15 ఎకరాల ఎండోమెంట్ భూమి ఉంటే దానిని అధికారులు చేత సబ్ డివిజన్ చేయించుకోవాల్సింది పోయి 650 ఎకరాల ప్రయివేటు వ్యక్తుల భూములను ఎండోమెంట్ భూములు కింద చూపించి నిషేధిత భూముల జాబితాలో చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. గడిచిన 8 ఏళ్ళుగా రిజిస్ట్రేషన్‌కాక పేద రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవరికీ పట్టడం లేదని మహీధర్ రెడ్డి అన్నారు. దీనిపై రెవెన్యూ శాఖతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అసెంబ్లీలో దేవా దాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సమాధానం చెప్పారు. మంత్రి సమాధానానికి సంతప్తి చెందని మహీధర్ రెడ్డి సమస్య ఎప్పుడు లాగా పరిష్కరిస్తారో స్పష్టంగా చెప్పాలని పట్టుబట్టారు.



చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె. వాణి పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని ఆదేశాలు మేరకు మంగళవారం తోటపల్లిగూడూరు మండలం పేడూరు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ వాణి మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తిన్నట్లు తెలిపారు. చట్టం ముందు అందరూ సమానులేనని ఆమె చెప్పారు. గ్రామాల్లో న్యాయ సలహాలు అందించడానికి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పేడూరు గ్రామాన్ని మోడల్ విలేజ్ గా గుర్తించి ఇక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు పెట్టడం జరిగిందని ఆమె చెప్పారు. ఇక్కడ ఏమైనా సమస్యలు ఉంటే తమ బందం ద్వారా పరిష్కరిస్తామన్నారు. సభ్యులు ఎన్‌జిఒస్ ఎం సుబ్బారెడ్డి, ఎల్ కవిత రెడ్డి, అడ్వకేట్ డిఎస్ కామేశ్వరి, ఎంఎస్వీ రోహిత్, వాలంటరీ ఏ. పెంచల రెడ్డి, ఎం పెంచల నరసయ్యలు పనిచేస్తారన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ జంపాని కుమార్, తహశీల్దార్ వి. లావణ్య, ఎంపీడీవో కే. హేమలత, ఎంఇఒ జయ రామ నాయుడు, ఐటిడిఎ ఫీల్డ్ ఆఫీసర్ ఆర్. శ్రీనివాసులు, ఎన్‌జిఒ ఎం. సుబ్బారెడ్డి, ఎల్ కవిత రెడ్డి, అడ్వకేట్ డిఎస్ కామేశ్వరి, ఎన్.ఎస్.వి రోహిత్, సర్పంచ్ ఝాన్సీ రాణి, ప్యారా లీగల్ వాలంటరీ ఏ. పెంచల్ రెడ్డి, ఎం పెంచల నరసయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ జడ్జి వాణి

శాసనమండలి కమిటీలలో

ఎంఎల్‌సి 'పర్వతిరెడ్డి'కి చోటు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఏడు నూతన కమిటీలను ఏర్పాటు చేసింది. అందులో 2 కమిటీలలో ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ప్రాతినిధ్యం కల్పించారు. కమిటీ ఆన్ రూల్స్, మరియు కమిటీ ఆన్ డెవలప్మెంట్ ఆఫ్ తెలుగు లాంగ్వేజ్ అండ్ కల్చర్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ రెండు కమిటీలలో ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సభ్యులుగా వ్యవహరించనున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం విడుదల చేసింది. శాసనమండలి కమిటీలలో సభ్యులుగా ఎంపికైనందున పలు విద్యా, ఉపాధ్యా య సంఘం నాయకులు, టీచర్లు చంద్రశేఖర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

శాంతిభద్రతలను కాపాడాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :తోటపల్లి గూడూరు మండలం తోటపల్లి పంచాయతీ మజార గ్రామమైన కామాక్షినగర్‌ఖు చెంది న ఈదూరు సింహాద్రి అనే యువకుడు అదే ప్రాం తానికి చెందిన ఎంబేటీ శివయ్య, మురళి అనే వారిపై ఈ నెల 24వ తేది రాత్రి కత్తితో దాడి చే సి గాయపరిచిన విషయం తెలిసిందే. ఈ దాడి మద్యం మత్తులో జరిగిందని పోలీసులు చెబుతుండగా, ముమ్మాటికీ గంజాయి మత్తులో నే ఈ దాడి జరిగిందంటూ స్థానిక మహిళలు చెబుతుండటం గమనార్హం. ఇటీవల కాలంలో కొందరు యువకులు గంజాయి మత్తులో ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో దౌర్జన్యాలకు దిగుతున్నారని తెలుస్తోంది. సెబ్ అధికారుల్లో కారుల్లో ఎటువంటి చలనం కనిపించక పోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతధికారులు జోక్యం చేసు కొని సమగ్ర దర్యాప్తు చేపట్టి గంజాయి సరఫరాకు అడ్డుకట్ట వేసి, శాంతి భద్రతలను కాపాడాలని కామాక్షినగర్ ప్రజలు కోరుతున్నారు.

పటిష్టంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 8/2 విజయ గోపాల పురం, 9/4 పుట్టా స్ట్రీట్ వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలును అన్ని సచివాలయాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఉలవపాడు :సామాజిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆయుష్మాన్ భవ ఉచిత వైద్య శిబిరాన్ని సిహెచ్ సి ఇన్‌ఛార్జి సూపర్డెంట్ డాక్టర్ ఎం ఐశ్వర్య లాంఛనంగా ప్రారం భించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ నాగమణి పాల్గొని రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది ఉన్నారు.

పోలీసుల నిర్బంధంపై సిఐటియు నిరసన

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సమస్యల పరిష్కరించాలని కోరుతూ 25వ తేదీన చలో అమరావతి పిలుపునివ్వగా ఆ కార్యక్రమానికి పోకుండా పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం బెదిరింపులకు గురి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం ముఖ్యమంత్రి దృష్టికి అనేకమార్లు తీసుకొని పోయినప్పటికీ పరిష్కరించలేదన్నారు. గత్యంతరం లేని పరిస్థితులలో అసెంబ్లీ సమావేశాలు జరుగు తున్న సందర్భంగా వారి సమస్యలను ముఖ్యమంత్రికి చెప్పుకునేందుకు అంగన్‌వాడీలు హెల్పర్లు 25వ తేదీన చలో అమరావతికి పోయేందుకు ప్రయత్నిస్తుం డగా పోవడానికి వీల్లేదంటూ పోలీసులు వారికి ముందస్తు నోటీసులు ఇవ్వడం, వెళితే కేసులు పెడతామని బెదిరింపులకు గురి చేయడం, వెళ్లే వారిపై పోలీస్ స్టేషన్లో నిర్బంధం, మార్గం మధ్యలో నిర్బంధం, రైల్వే స్టేషన్లో నిర్బంధం ఇలా మహిళలు అని కూడా చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడికక్కడ నిర్బంధాన్ని ఉపయోగించి రకరకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా పని భారాన్ని పెంచిందని తెలిపారు. కనీస వేతనాలు గ్రాట్యుటీ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. న్యాయం కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుంటే పోలీసుల ద్వారా నిర్బంధాన్ని ఉపయోగించడం చాలా దుర్మార్గమైన విషయమని అన్నారు. రాష్ట్రంలో పోలీసు పాలన కనబడుతుందని నిర్బంధంతో పోరాటాలను ఆపలేరని ఇలాంటి చర్యలను ప్రభుత్వం మానుకొని ఇప్పటికైనా అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారికి కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేయాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, పని భారం తగ్గించాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకి పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వారి సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని, ఈ ప్రభుత్వానికి రాబోయే రోజులలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.తిరుపాలు, బి.కృష్ణయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రఘురావమ్మ, విజయలత, సుభాషిణి, కళావతి, తదితర అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న అంగన్‌వాడీ వర్కర్లు

హామీల అమలు కోసం పాదయాత్ర

ప్రజాశక్తి-ఉదయగిరి

హామీల అమలు కోసం 3వ తేదీన సిపిఎం చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని శకునాలపల్లి రైతు భరోసా కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదిరెడ్డిపల్లె రిజర్వాయర్‌ను పూర్తి చేసి తాగు, సాగునీరు ప్రజలకు అందించాలని ప్రజల రుణాలను రద్దు చేయాలన్నారు. మర్రిపాడు రిజర్వాయర్ నుండి చివరి ఆయకట్టుకు నీరు అందించి కాలువ మరమ్మతులు చేపట్టి కట్టమీద చెట్లు తొలగించి సెక్షన్ 3 భూములకు సంబంధించి అగ్రిమెంట్‌గా మార్చి లబ్ధిదారులందరికీ పట్టాదారు పాసుబుక్ అందించాలని తెలిపారు. దుత్తలూరు నుండి సీతారామపురం వరకు వేస్తున్న డబుల్ రోడ్ కింద భూములు, ఇల్లు నష్టపోతున్న రైతులు, ప్రజలు నష్టపోతున్న వారికి అధిక రెట్టింపు పద్ధతిలో నగదును ఇవ్వాలని ఉపాధి హామీ పనిదినాలను రెండు వందల రోజులకు పొడిగించి పెదిరెడ్డిపల్లి రిజర్వాయర్ దక్షిణ కాలువ కొండ కింద గ్రామాలకు పొడిగించి సాగు, తాగు నీరు ఇవ్వాలన్నారు. మండలంలోని పంచాయతీలలో ప్రజలకు ఫిల్టర్ నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలను, ధరలను తక్షణమే తగ్గించాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆర్‌బికెల ద్వారా పంటలను కొనుగోలు చేయాలని, ఉదయగిరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. మెట్ట ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టే ఈ పాదయాత్రను ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని భావితరాల భవిష్యత్తు కోసం నిరుద్యోగం వలసల నివారణకు ఫ్యాక్టరీలు నిర్మాణానికి చేపట్టే ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

తహశీల్దారు కార్యాలయంలో జెసి తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంగం, ఆత్మకూరు మండలాల్లో రైతులు తాము పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించడం లేదని వివరించగా వచ్చామన్నారు. అలాగే మండలంలోని డిసిపల్లి, సింగనపల్లి గ్రామాలలో భూ రీ సర్వే జరుగుతుండగా వాటి సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయానికి పలు సమస్యలపై వచ్చిన రైతులను సమస్యలను అడిగివెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కులం, ఆదాయం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు గ్రామ సచివాలయాల్లో చేసుకోవాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసిందని అక్కడ పనులు జరగకపోతే తహశీల్దార్‌ను కలవాలని, అక్కడ పనులు కాకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయాలన్నారు. ఏళ్ల తరబడి అగ్రిమెంట్లు ఉన్నాయని ఓ రైతు జాయింట్ కలెక్టర్‌కు వివరించగా ఎన్నో ఏళ్ల గా ఉన్న చుక్కల భూమి సమస్య తొలగిపోయిందని, అగ్రిమెంట్లు సమస్య కూడా తొందరలోనే పరిష్కారం అవుతుందన్నారు. ఆయనవెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారులున్నారు.

ఎంపిడిఒకు కల్లూరి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన దేవరకొండ ఈశ్వరమ్మను మంగళవారం శకునాలపల్లి వైసిపి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి సహాయ సహకారాలు ప్రజలకు ఎంతో అవసరమని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా పల్లె ప్రాంతాల నుంచి వచ్చే ప్రతి ఒక్కరికీ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలన్నారు. గతంలో ఉన్న అధికారులు కూడా ఉదయగిరి మండల అభివృద్ధికి వారి వంతు సహాయం అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హౌసింగ్ డిఇ రామకృష్ణ, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఎఒ రేణుక, ఇఒపిఆర్‌డి మల్లికార్జున, కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, గోపి, సమద్, ఇమ్రాన్, వైసిపి నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'మన మట్టి - మన దేశం ర్యాలీ'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో మన మట్టి - మన దేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమృత కలశంలో మొక్కను నాటారు. రంగోలి ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమంలో భాగంగా గాంధీ, నెహ్రూ, మదర్ థెరిస్సా వేషధారణలు విద్యార్థులతో వేయించారు. జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

నిరసన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద 29వ తేదీన జరిగే వంటావార్పు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు మారిపోయిన రాజా పిలుపు నిచ్చారు. మంగళ వారం నర్సాపురం గ్రామంలో ఆటో కార్మికుల ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో మరో కోనసీమగా ప్రసిద్ధికి ఎక్కిన ఇందుకూరుపేట మండలం నేడు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతుందన్నారు. అనేకమార్లు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని వాపోయారు. ముదివర్తిపాలెం కాజ్‌వే నిర్మాణం రాజకీయ పార్టీల ఎన్నికల హామీలకు పరిమితవుతుందే తప్ప కార్యరూపం దాల్చలేదన్నారు. ఇలాగే కొనసాగితే తాగునీరు కొనుక్కుని తాగే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. మండలంలోని అనేక సమస్యల పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయం వద్ద 29న వంటావార్పు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాసిన పరశు రామయ్య, మైపాడు ఆటో యూనియన్ కార్యదర్శి బద్రీ ప్రసాద్,కమిటీ సభ్యులు ఎస్‌కె.నజీర్, అశోక్, శ్యామ్, పురుషోత్తం, బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మారుబోయిన రాజా

కలిగిరి టౌన్ అధ్యక్షుడిగా మల్లికార్జున్

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి నూతన పట్టణ అధ్యక్షునిగా బండారు మల్లికార్జునను ఉదయగిరి వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మంగళ వారం ఎంపిక చేశారు. నూతన టౌన్ అధ్యక్షునిగా ఎంపిక కావడానికి జెడ్‌పిటిసి పాలూరు మాలాద్రి రెడ్డి, కన్వీనర్ కాటం రవీంద్రరెడ్డి, ఎంపిటిసి పొన్నం రాజ్యలక్ష్మి, సీనియర్ నాయకుడు చేరెడ్డి సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ గంజి పోలయ్య, సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ కొండారెడ్డి, కలిగిరి సొసైటీ చైర్మన్ బుర్ర మస్తాన్ రెడ్డి, బుర్ర మాల్యాద్రి రెడ్డి, సంగణ మధు, బండారు సుబ్బారావ, పొన్నం యానాదయ్య, బండారు మధు, నాగరాజు, కలిగిరి పంచాయతీ పాలకుల సభ్యులు సహకారాలు ఎంత గానో ఉన్నాయని మల్లికార్జున్ తెలిపారు. తనకు ఇచ్చిన పదవికి, పార్టీకి పూర్తి విధేయుడుగా ఉంటా నని అందరినీ కలుపుకుపోతానని తెలిపారు.

సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులకు నెల్లూరు మెడికవర్ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హార్ట్ స్ట్రోక్ కారణంగా పడిపోయిన వ్యక్తికి సిపిఆర్ చేసే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ సందర్భంగా వివరించారు. స్పృహలో లేని, పల్స్ లేని వ్యక్తిని నాలుగు నిమిషాలలోపు సిపిఆర్ చేసి బతికించవచ్చని, సమయం వృథా చేస్తే బ్రెయిన్ డెడ్ అవుతుందని, ప్రాణం కోల్పోతారన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్,పై అవగాహన కలిగి ఉండాలని, సమయానికి హాస్పిటల్‌కు చేర్చాలని తెలిపారు. డాక్టర్ కృష్ణ చైతన్యను ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అనురాధ, హుస్సేన్, సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉదయగిరి జిల్లాతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-సీతారామపురం

జిల్లాలోనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉదయగిరి జిల్లా కావాలని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్‌లు తెలిపారు. ఉదయగిరి జిల్లా సాధనకు సహకరించాలని సోమవారం సాయంత్రం సీతారామపురం మండలం పోలంగారిపల్లి గ్రామంలో ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో నేతలు కోరారు. ఈ సందర్భంగా ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ అనాదిగా ఉదయగిరి ప్రాంతం వెనుకబడి ఉందని ఇక్కడి ప్రాంత ప్రజల జీవన స్థితిగతులు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. ఇక్కడి ప్రజల జీవన పరిస్థితులు బాగుపడాలంటే ఉదయగిరి జిల్లా సాధన ఒక్కటే మార్గమన్నారు. ఉదయగిరి జిల్లా వస్తే అన్ని రకాల సదుపాయాలు వస్తాయని విద్య వైద్యం రవాణా సౌకర్యాలు ఉపాధి అవకాశాలు అన్ని మెరుగుపడి ప్రజల జీవితాలు బాగుపడతాయని తెలిపారు. అంతేకాకుండా గత నాలుగు సంవత్సరాలు నుండి ఉదయగిరి ప్రాంతంలో జిల్లా ఉద్యమాన్ని ప్రారంభించి ర్యాలీలు నిర్వహించడం, పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించడం, నిరాహార దీక్షలు చేయడం, ప్రజాప్రతినిధులను కలిసి విజ్ఞాపన పత్రాలను అందించడం ప్రజలకు అవగాహన కల్పించి ఉదయగిరి జిల్లా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలబడి సపోర్టు చేయమని చెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరితో విజ్ఞాపన పత్రంపై సంతకాలు చేయించి ముఖ్యమంత్రికి పంపించడం జరిగిందని, రాష్ట్రంలోని 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసేటప్పుడు మెట్ట ప్రాంతానికి అన్యాయం జరిగిందని, జిల్లాలు చెయ్యడం వల్ల మనకు ఏ విధంగా లాభం లేదని, మూడు జిల్లా కేంద్రాలైన నెల్లూరు, కడప, ప్రకాశం ఎటుచూసినా 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉదయగిరిని జిల్లా చేస్తేనే అన్నీ సమస్యలకు పరిష్కార మార్గమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్, కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా, పొలంగారిపల్లి సర్పంచ్ మత్తూరు వెంకటసుబ్బయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సాధన నాయకులు

వికలాంగులకు అండగా టిడిపి

ప్రజాశక్తి-కావలి

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలోని టిడిపి వికలాంగ నేతలు, విభిన్న ప్రతిభావంతుల విభాగం సభ్యులు, నియోజకవర్గంలోని పార్టీ కుటుంబ సభ్యులందరూ 13వ రోజు రిలే నిరాహార దీక్షలు ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలో పాల్గొన్న వికలాంగులు మాట్లాడుతూ వికలాంగులమైన తమకు ఎటువంటి పథకం అమలు కావాలన్నా టిడిపిలోనే సాధ్యమైందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక తమను పట్టించుకున్న దాఖలాలే లేవన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ట్రై సైకిళ్లు, పింఛన్లు, లోన్లు వికలాంగులకు పూర్తిస్థాయిలో అందాయన్నారు. వైసిపి నేతలకు వికలాంగులు అంటే ఎందు కింత చిన్నచూపో అర్థం కావడం లేదన్నారు. తామంతా రాబోయే ఎన్నికల్లో టిడిపి వైపే నడుస్తామని వారు హామీనిచ్చారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని 18 రోజులుగా జైలులో ఉంచారని, తాము 13రోజులుగా శాంతియుతంగా ఈ రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని, కనీసం ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమంలో అర్హత పొంది లక్షల మంది ఈరోజు ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. అటువంటి కేసులో ఆయనని జైలుకు పంపించడం జగన్ సైకో ఇజానికి నిదర్శనమన్నారు. ఇటువంటి కక్ష సాధింపు సిఎంను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పటి వరకు చూడలేదని, ఇకపై చూడబోరని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతిఒక్క పౌరుడు చైతన్యవంతం కావాలని, రాష్ట్ర భవిష్యత్తుతో పాటు బిడ్డల బంగారు భవిష్యత్ కోసం చంద్రబాబు నాయుడును సిఎంగా చేసుకోవాలని కోరారు. వికలాంగుల నిరసన దీక్షలో మండవ వెంకట రావు రాష్ట్ర టిడిపి విభిన్న ప్రతిభా వంతులవేదిక, ఉపాధ్యక్షులు, కోడూరు సోమయ్య, మీరయ్య, వేణు, ఇనాయత్, హుస్సేన్, రాష్ట్ర టిడిపి యూత్ అధికార ప్రతినిధి బాలు, మధు, అరటి వేణు, సుబ్రమణ్యం, గాలం మాలకొండయ్య, మాధవరావు నియోజకవర్గ అధ్యక్షులు, పాజర్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న వికలాంగులు

ఫుట్‌బాల్ క్రీడల్లో విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతున్న జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపికలో ఆత్మకూరు పట్టణానికి చెందిన నలుగురు విద్యార్థులు తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫుట్‌బాల్ కోచ్ కనిష్క చక్రవర్తి తెలిపారు. మంగళవారం కనిష్క చక్రవర్తి మాట్లాడుతూ నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో క్రీడాపోటీలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా ఫుట్‌బాల్ అండర్ -17 ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.సందేశ్ వెస్ట్ ఉన్నత పాఠశాలల విద్యార్థి ఎన్.నాని, అండర్-14 విభాగంలో బాలిక ఎం.డయానా చక్రవర్తి బాలుర విభాగంలో శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి ఎస్ రాములు ఎంపికైనట్లు ఆయన వివరించారు. అండర్-17లో ఎంపికైన క్రీడాకారులకు కర్నూల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు అదే క్రమంలో అండర్-14లో ఎంపికైన విద్యార్థులు వైజాగ్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

వరికోతలు పరిశీలన

ప్రజాశక్తి-సంగం : మండలంలో సివిల్ సప్లయిస్ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీనారాయణ వరికోతలను సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని రాంపు, మర్రిపాడు గ్రామాల సమీపంలో రహదారిపై పోసి ఉన్న ధాన్యం రాసులను పరిశీలించారు. ధరల వివరాల గురించి రైతుల ను అడిగి తెలుసు కున్నారు. రైతులు మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పరిశ్రమలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిషత్ కార్యాయంలో ఎపి ఫుడ్ ప్రాసెసింగ్, ఉద్యాన శాఖ, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ పిడిబి శ్రీనివాసులు, ఎంపిడిఒ ఎవి కృష్ణ మోహన్, ఉద్యాన శాఖ అధికారిని సుధమయి, ఎపిఎం కాంతారావు, డిఆర్‌పి భానుచందర్ పాల్గొని మాట్లాడారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు 35 పర్సెంట్ రాయితీ, బ్యాంకుల నుండి లోన్ కూడా అందేలా సహకారం అందిస్తారుని తెలిపారు. వివిధ మండల పరిధిలో సక్సెస్‌ఫుల్ అయిన వాళ్లకి ఆ పరిశ్రమల వివరాలు సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల రాయితీల వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో కావలి, జలదంకి మండలాల రైతు సంఘం సభ్యులు, పొదుపు సంఘాల మహిలలు తదితరలు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు

ప్రజాశక్తి-కోవూరు : ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయిలో అంతకుమించి వైద్య సేవలు ఉచితంగా రోగులకు అందిస్తున్నామని డిసిహెచ్ ఎస్ రమేష్ తెలిపారు. కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుం దన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజేత, డాక్టర్ పెంచలయ్య, సలావుద్దీన్, సిబ్బంది ఉన్నారు.

ఆర్‌ఐగా సాయికిరణ్ నియామకం

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలానికి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా కె.సాయి కిరణ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన తిరుపతి కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై వరికుంటపాడు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సిఐకు చిన్నారుల ఆవేదన

ప్రజాశక్తి-ఉదయగిరి

మా నాన్న నుండి రక్షణ కల్పించాలని మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామ చిన్నారులు సిఐ గిరిబాబును కోరారు. మంగళవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేల్పుల గిరిబాబుకు చిన్నారులు తండ్రి నుండి రక్షణ కావాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐతో చిన్నారులు మాట్లాడుతూ హైదరాబాదులో కొద్దిరోజుల క్రితం తమ తల్లిని కొట్టి చంపేసి ఉరేశారన్నారు. అక్కడి నుంచి తమను అమ్మమ్మ ఊరికి తీసుకొచ్చిందన్నారు. తమను కలిసేందుకు వచ్చి తీసుకు వెళ్లేందుకు తమ తండ్రి అమ్మమ్మను బెదిరిస్తున్నారన్నారని వాపోయారు. చలించిపోయిన సిఐ ఆ చిన్నారుల తండ్రికి ఫోన్ చేసి ఏదైనా సమస్య ఉంటే స్టేషన్‌కి రావాలని సూచించారు. అనంతరం చిన్నారులకు తినుబండరాలను అందజేశారు.

ప్రభుత్వ భూమిని ఎలా పంచుతావ్..

ప్రజాశక్తి-బిట్రగుంట

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రభుత్వ భూమిని ప్రజలకు పంచేందుకు పిఎస్ఆర్‌కు ఏమి హక్కు ఉందని వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సోమవారం చంద్రబాబు నాయుడుకు మద్దతుగా జరిగిన ర్యాలీలో వైసిపి విమర్శలకు ధీటుగా మంగళవారం మండల వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కన్వీనర్ వీరరఘు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో ఎన్నికల్లో కావలి నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిస్తే అభివృద్ధి చేస్తాం, ఓడితే సాయం చేస్తాం అంటూ ఎన్నికల్లో నిలబడి ఓడిపోయిన తర్వాత అడ్రస్ లేకుండా వెళ్లిపోయి ఇప్పుడు మళ్లీ ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నావన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిఒక్క కుటుంబానికి సాయం ప్రభుత్వ ఫలాలు అందాయని పార్టీని విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంచలయ్య, రమణయ్య, అంకులయ్య, ఏ కె సుందర్ రాజ్, నాయబ్ రసూల్, కిష్టయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామస్వామి దేవస్థానము
కళవళ్ళ (గ్రా), వలేటివారిపాలెం (మం), ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Rc.No.P1/COE/477/2022-85 Date:04-08-2022
దేవాలయ అభివృద్ధి పనుల కొరకు 'ఇ' ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది. వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు.
ఇట్లు
ఆలయ ధర్మకర్త

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ నేడు ర్యాలీ

ప్రజాశక్తి-కోవూరు : స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ, పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుండి జరుగు భారీ ర్యాలీ జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యకర్తలందరూ భారీ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లు

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని రుద్రకోట గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను మిగిలిపోయిన సీట్ల భర్తీకి సంబంధించిన స్పాట్ అడ్మిషన్ నోటిఫికేషన్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వారు జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కుమార్ ప్రియ ప్రకటనలో తెలిపారు. దానికి సంబంధించి అక్టోబర్ 3వ తేదీన స్థానిక రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్స్ జరుపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ సివిల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్‌లలో ఖాళీ సీట్లు ఉన్నాయన్నారు. పాలిసెట్ - 2023 ఎంట్రన్స్ రాసి అర్హత కౌన్సిలింగ్‌కు హాజరు కాని వారు, ఎంట్రన్స్‌లో క్వాలిఫై కాని వారు, అప్లయ్ చేసి రాయని వారితో పాటు 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ అర్హులేనని తెలిపారు. వివరాలకు 99490 22772, 8309434196, 964225592 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు 3వ స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి తెలిపారు. విద్యార్థులు 2వ తేదీ 5 గంటల లోపల కాలేజీ వచ్చి అప్లికేషన్లు ఇవ్వాలన్నారు. వివరాల కోసం ఫోన్ 98856 31747, 9493356797, 7901620305 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కావలి : శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి అండర్ -19 విభాగంలో వాలీబాల్, బ్యాడ్మింటన్‌లలో ఎంపికయ్యారు. వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు కె.దుర్గారావు. ఆఫ్రిన సాయిరాం, బ్యాడ్మింటన్ విభాగంలో పల్లె కారు ఏక్నాథ్, డి.మణి ప్రకాష్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లును మంగళవారం కళాశాల యాజమాన్యం ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీధర్ వెంకయ్య, మరియు డైరెక్టర్ ఎం కొండయ్య, పివిఎస్ ప్రసాద్, కళాశాల సలహాదారులు నందనవనం మధుసూదన్ రావు, ప్రిన్సిపాల్ టివి లుకోర్ పాల్గొన్నారు.

2న ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి-కావలి : గాంధీ జయంతిని పురస్కరించుకుని 2వ తేదీన పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు "ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని" స్థానిక పెన్షనర్స్ భవనంలో ఎంఎల్‌ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వి.శీనానాయక్ పాల్గొంటారని తెలిపారు. పెన్షనర్స్ భవనంలో జరుగుతున్న ఈ శిక్షణలో పాల్గొనదలచిన మహిళలు ఫోన్ 9985237349, 9963357705 నెంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : పట్టణంలోని 12, 13, 14 వార్డులలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అర్బన్ హెల్త్‌సెంటర్ డాక్టర్ అస్మా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బిపి, సుగర్, టెస్టులు చేశారు. సందర్భంగా డాక్టర్ అస్మా మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మెగా క్యాంపు నిర్వహిస్తారని పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తోకల తిరుపతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ఎఎన్‌ఎం నూర్జహాన్, ఆశ వర్కర్ వరలక్ష్మి, వలంటీర్లు భవాని, కవిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండలంలోని అన్నగారిపాలెం గ్రామంలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ అనిల్ కుమార్, ఎఎన్‌ఎంలు ఆశ, ఎంఎల్‌హెచ్‌పి కె.సుజాత, ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రాథమిక వైద్య సేవలు అందించారు. సుగర్, బిపి, హిమోగ్లోబిన్, డెంగీ, మలేరియా, కళ్ళ పరీక్ష తదితర పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఎ.జ్యోతి, జి.భారతి, చంద్రసేన, వలంటీర్లు పాల్గొన్నారు.

డీలర్లతో డిప్యూటీ తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ మురళీ మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు సకాలంలో ఎండీయు ఆపరేటర్ల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ డీలర్లు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-సీతారామపురం : సచివాలయ సిబ్బంది పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అయ్యవారిపల్లి, సింగారెడ్డిపల్లి సచివాలయాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, డ్రెస్‌కోడ్‌ను పాటించాలన్నారు. అన్ని రిజిస్టర్ అప్డేషన్ చేయాలని సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి భార్గవి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రీ సర్వేతో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-సీతారామపురం : భూ రీ సర్వేతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఎం వి సుధాకర్ రావు తెలిపారు. మంగళవారం మండలంలోని దేవిశెట్టి పల్లి రెవెన్యూ పరిధిలో భూ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరంగా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు భూ సమస్యలను పరిష్కరించు కోవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాద వృత్తిలో నిరంతరం చదవాలి

ప్రజాశక్తి-నెల్లూరులీగల్ : న్యాయవాద వృత్తిలో రాణించాలంటే నిరంతరం న్యాయ శాస్త్రాలను చదువుతున్నప్పుడే ప్రముఖ న్యాయవాదిగా గుర్తింపు ఉంటుందని నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం న్యాయవాదుల బార్ అసోసియేషన్ మందిరంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బాలాజీ ఉద్యోగోన్నతిపై బదిలీ అవుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. తను కూడా జ్యుడీషియల్ డిపార్ట్మెంట్‌లో చిన్న స్థాయి నుంచి ఈరోజు ఈ స్థాయికి వచ్చానన్నారు. కష్టపడితేనే ప్రతి ఒక్కరూ కష్టించాలని, తద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వీడ్కోలు సభలో పలువురు న్యాయవాదులు ఆయన నిష్పక్షపాతంగా ఇచ్చే తీర్పులను మరోసారి గుర్తు చేశారు. అనంతరం పలువురు న్యాయవాదులు ఆయనకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

తోపులాటలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సీతారామపురం : పాల బిల్లు ఇవ్వలేదని సోమవారం మండలంలోని పండ్రంగి గ్రామం వద్ద ఇరువురి మధ్య జరిగిన తోపులాటలో పాల వ్యాపారి మూలామండ వెంకటకృష్ణ (31) అనే యువకుడు కింద పడి తలకు బలమైన గాయం తగలడంతో వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆరోగ్య సిబ్బంది తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఎస్‌ఐ కె.కిషోర్ బాబు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని కుటుంబానికి శింగిరి వెంకటసుబ్బయ్య, గిట్టిపోయిన రామయ్య, సింగాల రంగయ్య, గిట్టిపోయిన వెంకట సుబ్బమ్మలు మధ్య ఫిర్యాదుతో తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్‌ఐ కె.కిషోర్ బాబు తెలిపారు.

నిందితులకు జైలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : హత్య కేసులో మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులకు నెల్లూరు, ఆత్మకూరు కోర్టు ఐదేళ్ల శిక్ష విధించినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుడిపాడు గ్రామానికి చెందిన ఆవుల మంద కొండయ్య అనే వ్యక్తిని 2018లో ట్రాక్టర్‌తో గుద్ది చంపినట్లు కోర్టు నిర్ధారణ చేసి నిందితులకు కుండా జంగారెడ్డి, దేవరాల పెంచలయ్య అనువారికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధించినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు.